క్లుప్తంగా

గండి పోశమ్మను దర్శించుకున్న 'గూడూరి'



కుమారదేవం గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న గూడూరి శ్రీనివాసరావు, తలారి వెంకట్రావు

కొవ్వూరు: కుమారదేవంలో వేంచేసిన గండి పోశమ్మ అమ్మవారిని రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గూడూరి శ్రీనివాసరావు, కొవ్వూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు ఆదివారం దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్ ఆహ్వానం మేరకు కుమారదేవం వెళ్లారు. వీరితో పాటు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు తోట రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, కంఠమణి రమేష్, గోలి శ్రీనివాస్, ముదునూరి నాగరాజు, పరిమి సోమరాజు, ఉనగట్ల సర్పంచ్ మట్టా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీ మధుసూదనరావు మృతి



హెచ్‌సీ మధుసూదనరావు (ఫైల్)

దేవరపల్లి: గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్(హెచ్‌సీ)గా పని చేస్తున్న దేవరపల్లికి చెందిన దున్నా మధుసూదనరావు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. 2017లో ఉత్తమ హెడ్ కానిస్టేబుల్‌గా ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్నారు. మధుసూదనరావు మృతికి పలువురు పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు సంతాపం వ్యక్తం చేశారు.

'నామా' కుటుంబానికి గూడూరి పరామర్శ



తాడిపూడిలో నామా కృష్ణ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గూడూరి శ్రీనివాస్, నాయకులు

తాళ్లపూడి: మండలంలోని తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్ తండ్రి నామా కృష్ణ ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు తాడిపూడిలో నామా శ్రీనివాస్‌ను పరామర్శించారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, కొవ్వూరు మండల కన్వీనర్ సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటానికి మద్దతు

నిడదవోలు: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు పట్టణంలోని యర్నగూడెం రోడ్డులో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం రైతాంగ పోరాటానికి మద్దతు, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రైతాంగం 26 వేల ట్రాక్టర్లతో నిర్వహించ తలపెట్టిన రైతాంగ ర్యాలీకి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు గెడ్డం రవీంద్ర, కోనేటి మల్లేశ్వరరావు, గాలి గనిరాజు, యెల్లే రాజారావు, సిర్రా రాఘవులు, కోడి అబ్బులు, నంగాలు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ తిలక్

నిడదవోలు: రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ కోసం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సీఐ పీవీజీ తిలక్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ తిలక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే, ప్రమాదం జరిగిన సమయంలో తలకు గాయాలై మరణించే ప్రమాదం ఉందన్నారు. దీంతో కుటుంబానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం జరిమానా, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై పి.శోభన్‌కుమార్, అదనపు ఎస్సై పరమహంస, సిబ్బంది పాల్గొన్నారు.



దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి



చాగల్లులో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ మెరికమ్మ, అధికారులు



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కమిషనర్ కృష్ణవేణి, చైర్మన్ ఆదినారాయణ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



పట్టణంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బాలరాజు

మువ్వన్నెల జెండా రెపరెపలు

భారత గణతంత్ర వేడుకలు కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో ఆదివారం వైభవంగా జరిగాయి. గ్రామ గ్రామాన జాతీయ పతాకం రెపరెపలాడింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి.



కొవ్వూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



యర్నగూడెంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి వనిత



పెరవలి పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

- వైభవంగా గణతంత్ర వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కొవ్వూరు: ఎంతో మంది దేశభక్తుల ప్రాణత్యాగాలతో భారత దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్య్రం వచ్చాయని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. పట్టణంలోని సత్యవతి నగర్‌లో పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వెంకట్రావు ఆవిష్కరించారు. స్వాతంత్య్ర స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, పార్టీ కొవ్వూరు, చాగల్లు మండల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, కంఠమణి రమేష్, బత్తి నాగరాజు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు తోట రామకృష్ణ పాల్గొన్నారు. కొవ్వూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీవీ రామారావు, ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో కళాశాల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాచ రచన, వక్తృత్వం, పాటలు, డ్యాన్స్, వాలీబాల్, చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నాయకులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మునిసిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని పాల్గొన్నారు.

దేవరపల్లి: వాడవాడలా మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా సంస్థల వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. యర్నగూడెంలోని వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ కార్యాలయం వద్ద రాష్ట్ర మాజీ హోం మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత ఆధ్వర్యాన వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని వనిత ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ఎంతో మంది త్యాగమూర్తుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్య్రం లభించిందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మాజీ ఏఎంసీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, శాప్ మాజీ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు వెలగా శ్రీరామ్మూర్తి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కడలి హైమావతి, పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వి.సుబ్రహమణ్యం, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ సాంబశివరావు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

నిడదవోలు: నియోజకవర్గంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు జాతీయ పతాకాన్ని ఎగువవేశారు. గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, ఆలమూరి భారతి, గుర్రం శాంతిశ్రీ, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగులు వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు కారింకి నాగేశ్వరరావు, ముంగండి మాణిక్యమాల, ఉసురుమర్తి జాన్‌బాబు, టౌన్‌ప్లానింగ్ అధికారి ఎస్.సుప్రియ, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. 80 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. పట్టణంలో తహసీల్దార్ నాగరాజు నాయక్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలను నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పట్టణ ఎస్సై పి.శోభన్‌కుమార్ అధ్యక్షతన వేడుకలు జరిగాయి. జల వనరుల శాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

పెరవలి: దేశానికి దిశానిర్దేశం కల్పించి, ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసుకుని 76 ఏళ్లయిందని ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మూడేళ్ల శ్రమానంతరం రాజ్యాంగాన్ని నిర్మించి, జనవరి 26వ తేదీన ప్రారంభించారన్నారు. ఈ రాజ్యాంగాన్ని డా.బీఆర్ అంబేడ్కర్ రూపొందించారని చెప్పారు. పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సీహెచ్ వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డి.అచ్యుతకుమారి, మండలంలోని 38 పాఠశాలల్లోను, పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.మెరికమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఎంపీడీవో ఆర్.శ్రీదేవి జెండాను ఎగురవేశారు. స్థానిక నాయకులు ఆళ్ల హరిబాబు, నాదేళ్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

తాళ్లపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, ఎంపీడీవో వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.రవీంద్రనాథ్, తాళ్లపూడి పోలీసుస్టేషన్ వద్ద ఎస్సై టి.రామకృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్థానిక కరిబండి విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్ పి.మురళీ, వైస్ ప్రిన్సిపాల్ మాధవరావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాంటిస్సోరీ హైస్కూల్లో కరస్పాండెంట్ వీవీ అనీష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు

ఉండ్రాజవరం: రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించినట్టు ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో వి.రామారావు, ఎంఈవోలు సక్సేనారాజు, శారద జోత్స్న, ఈవోపీఆర్డీ ఆంజనేయశర్మ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద పీఎన్‌డీ ప్రసాద్, స్థానిక శాఖా గ్రంథాలయం వద్ద సర్పంచ్ మెండే వెంకట్రావు, గ్రంథపాలకుడు గుత్తికొండ కృష్ణారావు, ఆకెళ్ల శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై జి.శ్రీనివాసరావు, మండలంలోని 15 పంచాయతీల వద్ద అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: మహనీయుల త్యాగాలు స్మరించుకుంటూ, ఐక్యతతో మెలిగితే సమగ్ర సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. సమిశ్రగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వ్యాపార సంస్థల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గాంధీ, అంబేడ్కర్, ఇతర దేశ నాయకులు, స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాలకు ఎంపీపీతో పాటు, ఎంపీడీఓ డి.లక్ష్మీనారాయణ, ఎంఈఓలు పి.గురుమూర్తి నివాళులర్పించారు. సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై కె.వీరబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సచివాలయాల వద్ద సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గోపాలపురం: 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి, నాయకులు ముల్లంగి శ్రీనివాస రెడ్డి, ఎస్సై కర్రి సతీష్ కుమార్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా అధికారులు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్, కార్యదర్శులు గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

నల్లజర్ల: గణతంత్ర దినోత్సవ వేడుకలను నల్లజర్లలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ తహసీల్దారు ఎస్‌కేఎస్ నాయుడు పతాకావిష్కరణ చేశారు. డిప్యూటీ తహసీల్దారు శాంతిప్రియ, ఆర్ఐ శాస్త్రి, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ ఎంపీడీఓ హాద్రి పతాకావిష్కరణ చేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ బాలాజీ పతాకావిష్కరణ చేశారు. నల్లజర్ల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు బొందల శ్రీనివాస్, నరహరి, నాయకులు గుదే వెంకట సుబ్బారావు తదితరులు హాజరై పూల మాలలు వేసి నివాళులర్పించారు.



తాళ్లపూడిలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ, విద్యార్థులు



తాళ్లపూడిలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



ఉండ్రాజవరంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ యల్లారేశ్వరి



సమిశ్రగూడెంలో స్వాతంత్య్ర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి



కొవ్వూరు ఏబీఎన్ అండ్ పీఆర్ఆర్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్

రైతు సంక్షేమమే ధ్యేయం

రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి



చాగల్లు సభలో మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

చాగల్లు: రైతు సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యేయమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మండలంలో మార్కొండపాడు, చాగల్లు గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ పురందేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చాగల్లులో కాకతీయ కల్యాణ మండపం వద్ద జరిగిన కొబ్బరి రైతుల సభలో ఆమె మాట్లాడారు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ ఉద్దేశమన్నారు. రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలన్నారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6 వేలు అందిస్తోందన్నారు. రైతు క్షేమంగా ఉంటేనే దేశం క్షేమంగా ఉంటుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొబ్బరి రైతులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కొకోనట్ బోర్డు, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి రైతుల సమస్యల పరిష్కరిస్తామని ఎంపీ తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాలని రైతులు ఎంపీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, బీజేజీ జిల్లా అధ్యక్షుడు పి.నాగేంద్ర, బీజేపీ నాయకులు కరుటూరి జగన్, గ్రంధి రాంబాబు, మండల అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, నాదేళ్ల శ్రీరామ్, కరుటూరి సతీష్, గారపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలను రద్దు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున రైతు కూలీ సంఘం నాయకులు

గోపాలపురం: వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేలా రూపొందించిన కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆదివారం మండలంలోని దొండపూడి గ్రామంలో రైతుకూలీ సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుంజం రామారావు మాట్లాడుతూ రద్దు చేసిన మూడు నల్లచట్టాలకు పేరుమార్చి కొత్త చట్టాలను తీసుకువచ్చిందని, ఈ చట్టాల ద్వారా వ్యవశాయాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించబోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు సవలం రాంబాబు, దాడి రాముడు, మిడియం రవిదొర, పోశారావు రైతు కూలీ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు

పెరవలి: విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని, అప్పుడే వారు ఉన్నత స్థితికి వెళతారని చోడపునీడి రామాంజనేయులు అన్నారు. కానూరు, ముక్కామల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించారు. కానూరులో అంబేద్కర్ సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ఆదివారం నగదు బహుమతులు అందించారు. ముక్కామల హైస్కూల్‌లో కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి, విద్యార్థులకు మెడళ్లు అందించారు.

సైకిల్ స్టాండ్ ఏర్పాటు

గోపాలపురం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ అన్నారు. మండలంలోని వాదాలకుంట జెడ్పీ హైస్కూల్‌లో దాతలు వైష్ణవు రామారావు, భూలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీరామకృష్ణ, శ్రీనివాసరావులు రూ.1.25 లక్షలతో ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్‌ను ఆదివారం సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, వీఆర్‌జే సేన చైర్మన్ జొన్నకూటి మోహన్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు









కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న పెరవలి ఏపీఎం రామకృష్ణ, ఏపీఈపీడీసీఎల్ దేవరపల్లి ఏఈ వెంకట్రావు, తాళ్లపూడి ఎంపీడీవో వెంకట రమణ, తహసీల్దార్ ప్రసాద్

పెరవలి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వెలుగు ఏపీఎం బి.రామకృష్ణకు కలెక్టర్ ప్రశాంతి అవార్డు అందజేశారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, ఎంపీడీఓ సీహెచ్ వెంకటరమణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ఏపీఈపీడీసీఎల్ ఏఈ వెంకట్రావుకు..

దేవరపల్లి: విద్యుత్ సమస్యల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందుతున్న ఏపీఈపీడీసీఎల్ దేవరపల్లి అసిస్టెంట్ ఇంజినీర్ చిలకా వెంకట్రావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. కలెక్టర్ ప్రశాంతి ఆయనకు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేశారు.

తాళ్లపూడి: మండలంలోని పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతులు మీదుగా తాళ్లపూడి ఎంపీడీవో టీబీ వెంకట రమణ, తాళ్లపూడి క్లస్టర్‌లో పని చేస్తున్న సీఆర్‌పీ పద్మ ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

తహసీల్దార్ ప్రసాద్‌కు అవార్డు

ఉండ్రాజవరం: ఉత్తమ తహసీల్దార్‌గా పీఎన్‌డీ ప్రసాద్ కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఎంపీడీవో వి.రామారావు, ఈఓపీఆర్డీ అంజనేయశర్మ తదితరులు అభినందించారు.